రాగం : శుద్ధ ధన్యాసి రాగం
తాళం :

రచన : అన్నమయ్య
సంగీతం :
గానం :

# 176. భావములోన

ప॥ భావములోన బాహ్యమునందును

భావములోన బాహ్యమునందును

గోవింద గోవింద అని కొలువవో మనసా

భావములోన బాహ్యమునందును

గోవింద గోవింద అని కొలువవో మనసా

భావములోన బాహ్యమునందును

చ॥1 హరియవతారములే అఖిలదేవతలు

హరిలోనివే బ్రహ్మాండంబులు

హరియవతారములే అఖిలదేవతలు

హరిలోనివే బ్రహ్మాండంబులు

హరినామములే అన్ని మంత్రములు

హరినామములే అన్ని మంత్రములు

హరి హరి హరి హరి హరి యనవో మనసా

హరి హరి హరి హరి హరి యనవో మనసా

భావములోన బాహ్యమునందును

గోవింద గోవింద అని కొలువవో మనసా

భావములోన బాహ్యమునందును

చ॥2 విష్ణుని మహిమలే విహిత కర్మములు

విష్ణుని పొగడెడి వేదంబులు

విష్ణుని మహిమలే విహిత కర్మములు

విష్ణుని పొగడెడి వేదంబులు

విష్ణుడొక్కడే విశ్వాంతరాత్ముడు

విష్ణుడొక్కడే విశ్వాంతరాత్ముడు

విష్ణువు విష్ణువని వెదకవో మనసా

విష్ణువు విష్ణువని వెదకవో మనసా

భావములోన బాహ్యమునందును

గోవింద గోవింద అని కొలువవో మనసా

భావములోన బాహ్యమునందును

చ॥3 అచ్యుతుడితడే ఆదియునంత్యము

అచ్యుతుడే అసురాంతకుడు

అచ్యుతుడితడే ఆదియునంత్యము

అచ్యుతుడే అసురాంతకుడు

అచ్యుతుడు శ్రీ వేంకటాద్రి మీదనిదె

అచ్యుతుడు శ్రీ వేంకటాద్రి మీదనిదె

అచ్యుత అచ్యుత శరణనవో మనసా

అచ్యుత అచ్యుత శరణనవో మనసా

భావములోన బాహ్యమునందును

గోవింద గోవింద అని కొలువవో మనసా

భావములోన బాహ్యమునందును